e
ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శనివారం 31-01-2026 సంపుటి : 1 సంచిక :223 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-



## ఏపీలోని విద్యార్థులకు... సూపర్ న్యూస్..!!

**వాటిని ఉచితంగా పంపిణీ.. ఫిబ్రవరి 3 నుంచే..**

ఏపీలోని విద్యార్థులకు ప్రభుత్వం మరో గుడ్‌న్యూస్ తెలిపింది. ఉచితంగా కళ్లద్దాల పంపిణీకి సిద్ధమైంది. ప్రభుత్వ స్కూళ్లల్లో చదువుకుంటున్నవారి కోసం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. ఫిబ్రవరి 3న గుంటూరు జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిం చేందుకు రంగం సిద్ధమైంది. అంధత్వ నివారణలో భాగంగా ముందడుగు వేసింది.

ఏపీలోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇప్పటికే అనే పథకాలు అమలు చేస్తోంది. విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతోంది. త్వరలో ప్రభుత్వ స్కూళ్లల్లో ఆరోగ్య కేంద్రాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. విద్యార్థులు అనారోగ్యానికి గురైనప్పుడు స్కూళ్లోనే ప్రాథమిక చికిత్స ఈ కేంద్రాల ద్వారా అందించనుంది. అలాగే వీటి ద్వారా విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనుంది. పరిశుభ్రత, వఇతర ఆరోగ్య విషయాలపై డాక్టర్ల బృందంతో అవగాహన కల్పించనుంది. త్వరలోనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. ఈ క్రమంలో విద్యార్థులకు ఉపయోగపడేలా ప్రభుత్వం మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

**ఉచితంగా కళ్లద్దాలు...**

ఏపీలోని విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలు అందించేందుకు ఏపీ ప్రభుత్వం రెడీ అయింది. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా స్కూళ్లల్లో ప్రారంభించనుంది.

..2లో..

## చేనేత మగ్గాలకు ఉచిత విద్యుత్తు అమలు..

# కూటమి ప్రభుత్వం తీపికబురు..!!

**చేనేత మగ్గాలకు ఉచిత విద్యుత్ అమలుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది**

- ఏప్రిల్ 1 నుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయాలి
- హ్యాండ్లూమ్ మగ్గానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించనుంది
- తద్వారా 93 వేల కుటుంబాలకు లబ్ధి చేకూర్చాలని నిర్ణయించింది
- మర మగ్గానికి 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించనుంది...
- ఎన్నికల సమయంలో చేనేతలకు అండగా ఉంటామని సీఎం హామీ
- ఎన్నికల సమయంలో హ్యాండ్లూమ్‌లకు 200 యూనిట్లు,
- పవర్ లూమ్‌కు 500 యూనిట్లు విద్యుత్ ఇస్తామని చెప్పాం
- చేనేతలకు 50 ఏళ్లకే 4,000 పెన్షన్ ఇస్తామన్న హామీని అమలు చేశాం
- బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



..2వ పేజీలో

**అమరావతి:** నేతన్నలకు ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం తీపికబురు అందించింది. చేనేత మగ్గాలకు ఉచిత విద్యుత్ అమలుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఏప్రిల్ 1 నుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయాలని నిర్ణయించింది. హ్యాండ్లూమ్ మగ్గానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించనుంది. తద్వారా 93 వేల కుటుంబాలకు లబ్ధి చేకూర్చాలని నిర్ణయించింది. మర మగ్గానికి 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించనుంది. వీటి ద్వారా 10,534 కుటుంబాలకు లబ్ధి చేకూర్చనుంది.

**ఎప్పుడూ అండగా ఉంటాం: మంత్రి సవిత**


"ఎన్నికల సమయంలో చేనేతలకు అండగా ఉంటామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆ హామీని నెరవేరుస్తున్నాం. ఎన్నికల సమయంలో హ్యాండ్లూమ్‌లకు 200 యూనిట్లు, పవర్ లూమ్‌కు 500 యూనిట్లు విద్యుత్ ఇస్తామని చెప్పాం. ఇప్పుడు అమలు చేస్తున్నాం. దీంతో చేనేత,

## ప్రాజెక్టులు చేపట్టే విషయంలో ఏపీ బెంచ్‌మార్క్ కావాలి

**రాష్ట్రంలో జాతీయ రహదారుల నెట్‌వర్క్ విస్తరణ..**

- ప్రస్తుతం రాష్ట్రంలో చేపట్టిన ఎన్‌హెచ్ ప్రాజెక్టుల పురోగతి..
- కొత్త రహదారుల నిర్మాణం తదితర అంశాలపై సీఎం సమీక్ష
- ప్రస్తుతం 2 లేన్లుగా ఉన్న జాతీయ రహదారులను 4 లేన్లుగా మార్చేందుకు ప్రణాళికలు చేపట్టాలని సూచన
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**అమరావతి:** రాష్ట్రంలో జాతీయ రహదారుల ప్రాజెక్టులపై సీఎం క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నెట్‌వర్క్ విస్తరణ, రాష్ట్ర రహదారులు, రోడ్ డెన్సిటీ పెంపు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రంలో చేపట్టిన ఎన్‌హెచ్ ప్రాజెక్టుల పురోగతి, కొత్త రహదారుల నిర్మాణం తదితర అంశాలపై సీఎం సమీక్షించారు. ప్రాజెక్టులు చేపట్టే విషయంలో ఏపీ బెంచ్ మార్క్‌గా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం 2 లేన్లుగా ఉన్న జాతీయ రహదారులను 4 లేన్లుగా మార్చేందుకు ప్రణాళికలు చేపట్టాలని సూచించారు. సమీక్షా సమావేశంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన



కార్యదర్శి కృష్ణబాబు, జాతీయ రహదారుల సంస్థ అధికారులు హాజరయ్యారు.



## రైతులకు ఏపీ ప్రభుత్వం అలర్ట్..!!

**వెంటనే ఈ పని చేయకపోతే ఇబ్బందులు..**

ఏపీలోని రైతులకు ప్రభుత్వం అలర్ట్ జారీ చేసింది. వెంటనే ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాల్సిందిగా సూచించింది. లేకపోతే ప్రభుత్వ పథకాలు పొందటంలో సమస్యలు ఎదుర్కొనే అవకాశముందని తెలిపింది. సమీపంలోని రైతు సేవా కేంద్రాల్లో ఈ ప్రక్రియ చేయనున్నారు. రైతులు దీనికి గమనించాలని కోరింది. ఏపీలోని రైతులకు కూటమి సర్కార్ కీలక సూచన చేసింది. తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేయించుకోవాలని సూచించింది. ప్రతిఒక్క రైతు తప్పనిసరిగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం తెలిపింది. ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవడం వల్ల అనేక లాభాలు ఉన్నాయి. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, రాయితీలు పొందేందుకు రైతులకు ఉపయోగపడుతుంది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం నుంచే వచ్చే పథకాలు రైతులు సులువుగా పొందేందుకు ఇది సహాయపడుతుంది. ప్రస్తుతం ప్రభుత్వాలు పెట్టుబడి సాయంతో పాటు సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, డ్రోన్లు, విత్తనాలు, ఎరువులు వంటివి అందిస్తోన్నాయి. ఇవన్నీ పొందేందుకు ఫార్మర్ రిజిస్ట్రీ అనేది ఉపయోపగుతుందని

..2వ పేజీలో

## ఆర్థిక సర్వేలో తెలుగు రాష్ట్రాల...

# ప్రస్తావన..!!

**ఏపీ, తెలంగాణకు చెందిన పలు విషయాలను పేర్కొంది**

**ఏపీలో ఏటా ద్రవ్యోల్బణం తగ్గుతూ వస్తోంది**

- తెలంగాణలో సాగు యోగ్య భూ విస్తీర్ణం పెరిగినట్లు ఆర్థిక సర్వే వెల్లడి
- మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల సాగు విస్తీర్ణం మెరుగుపడింది
- తెలంగాణలో 8.61 శాతం నుంచి 0.20 శాతానికి దిగింది
- తెలుగు రాష్ట్రాల్లో జాతీయ సగటు ద్రవ్యోల్బణం 1.72 శాతం కంటే.. తక్కువగా నమోదైంది
- అకాల వర్షాలు, ప్రకృతి ప్రకోపాల కారణంగా వ్యవసాయ దిగుబడి తగ్గుతోంది
- కొత్త నగరాల విస్తరణ, అభివృద్ధి వ్యవహారాల్లో ఏపీ రాజధాని అమరావతి గురించి ప్రస్తావించింది
- అమరావతి హరిత నగర నిర్మాణాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించింది
- నగర నిర్మాణంలో అరుదైన అవకాశాలు అమరావతికి లభించాయి
- పంజాబ్, ఏపీ, గుజరాత్‌కు విదేశీ విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని సర్వే వెల్లడి
- దేశంలో జీవనయోగ్య నగరాల్లో టాప్ 10లో విజయవాడ, తిరుపతి నిలిచాయి...

**ఢిల్లీ:** పార్లమెంట్‌లో కేంద్రం ప్రవేశపెట్టిన ఆర్థికసర్వేలో తెలుగు రాష్ట్రాల్లోని అభివృద్ధి అంశాలను ప్రస్తావించారు. ఏపీ, తెలంగాణకు చెందిన పలు విషయాలను పేర్కొంది. ఏపీలో ఏటా ద్రవ్యోల్బణం తగ్గుతూ వస్తోందని తెలిపింది. తెలంగాణలో సాగు యోగ్య భూ విస్తీర్ణం పెరిగినట్లు ఆర్థిక సర్వే వెల్లడించింది. మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల సాగు విస్తీర్ణం మెరుగుపడినట్లు పేర్కొంది.

**ఏపీలో ఇలా..** ఏపీలో ద్రవ్యోల్బణం 2022-23లో 7.57 శాతం ఉంటే.. 2025-26 నాటికి 1.39 శాతానికి తగ్గిందని ఆర్థిక సర్వే వెల్లడించింది. తెలంగాణలో 8.61 శాతం నుంచి 0.20 శాతానికి దిగిందని పేర్కొంది. తెలుగు రాష్ట్రాల్లో జాతీయ సగటు ద్రవ్యోల్బణం 1.72 శాతం కంటే.. తక్కువగా నమోదైందని తెలిపింది. అకాల వర్షాలు, ప్రకృతి ప్రకోపాల కారణంగా వ్యవసాయ దిగుబడి తగ్గుతోందని పేర్కొంది. కొత్త నగరాల విస్తరణ, అభివృద్ధి వ్యవహారాల్లో ఏపీ రాజధాని అమరావతి గురించి ప్రస్తావించింది. అమరావతి హరిత నగర నిర్మాణాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించింది. నగర నిర్మాణంలో అరుదైన అవకాశాలు అమరావతికి లభించాయని తెలిపింది. వాణిజ్య సంస్కరణల కార్యాచరణలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని.. దీని కారణంగా రాష్ట్రంలో వ్యాపార వాతావరణం మెరుగుపడుతోందని తెలిపింది. సింగిల్ విండో ద్వారా పారిశ్రామిక




2లో

# నేతన్నలకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్.. !!

## ఏప్రిల్ నుంచి కొత్త స్కీమ్.. లక్ష కుటుంబాలకు లబ్ధి..

**నేతన్నలకు ఏపీ సర్కార్ అదిరిపోయే న్యూస్ తెలిపింది. ఎన్నికల వేళ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మగ్గాలకు ఉచిత విద్యుత్ అమలుకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ నిర్ణయంతో దాదాపు లక్షకు పైగా నేతన్న కుటుంబాలకు భారీ ఆర్థిక వెసులుబాటు కలగనుంది. అసలు ఎప్పటి నుంచి ఈ పథకం అమల్లోకి రానుంది? ఎవరు అర్హులు..? అనేది తెలుసుకుందాం..**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం చేనేత రంగానికి పూర్వవైభవం తీసుకువచ్చే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ నేతన్నల ఇళ్లల్లో వెలుగులు నింపేందుకు ఏప్రిల్ 1 నుంచి ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత అధికారిక ప్రకటన చేశారు. ఈ పథకాన్ని ప్రభుత్వం రెండు విభాగాలుగా విభజించి లబ్ధిదారులను ఎంపిక చేసింది. తద్వారా అటు చేనేత, ఇటు మరమగ్గాల కార్మికులకు మేలు జరగనుంది. చేనేత మగ్గాల కార్మికులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కల్పించారు. దీంతో 93 వేల




కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. మర మగ్గాలు కార్మికులకు నెలకు 500 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్ అందించనున్నారు. దీంతో 10,534 కుటుంబాలకు లబ్ధి జరగనుంది.

**నేతన్నల జేబుల్లో మిగిలే సొమ్ము ఎంత?...** సాధారణంగా ఒక చేనేత కార్మికుడు మగ్గం నేయడానికి వాడే విద్యుత్ ఖర్చు వారిపై పెను భారంగా మారుతోంది. ఈ పథకం ద్వారా సగటున ఒక కుటుంబానికి నెలకు రూ. 720 వరకు విద్యుత్ బిల్లు తగ్గుతుంది. ఏడాదికి సుమారు రూ.8,640 నేతన్నల కుటుంబాలకు ఆదా అవుతుంది. ఈ మిగులు ఆదాయం వారి కుటుంబ అవసరాలకు, పిల్లల చదువులకు ఎంతో తోడ్పడనుంది.

**హామీలు అమలు...** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతన్నల కష్టాలను స్వయంగా చూశారని, అందుకే పాదయాత్రలో ఇచ్చిన హామీని ఇప్పుడు అమలు చేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. కేవలం విద్యుత్ మాత్రమే కాకుండా చేనేత కార్మికుల కోసం మరికొన్ని సంక్షేమ చర్యలు కూడా ప్రభుత్వం తీసుకుందని ఆమె గుర్తు చేశారు. చేనేత కార్మికులకు పెన్షన్ వయస్సును 50 ఏళ్లకు తగ్గించడంతో పాటు నెలకు రూ. 4,000 పెన్షన్ అందిస్తూ వారి వృద్ధాప్యానికి భరోసా ఇస్తున్నట్లు తెలిపారు. వస్త్ర పరిశ్రమలో ఎదురవుతున్న పోటీని తట్టుకోలేక, విద్యుత్ బిల్లుల భారంతో ఇబ్బంది పడుతున్న నేతన్నలకు ఈ ఉచిత విద్యుత్ నిర్ణయం ఒక గొప్ప బూస్ట్ అని చెప్పొచ్చు.

# కనిగిరికి చేరుకున్న రైలు

# ఎన్నో ఏళ్ల కల సాకారం









- రైల్వే స్టేషన్ వద్ద తిరునాళ్ల వాతావరణం
- హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి







గాయత్రి వార్తలు

ఎన్నో దశాబ్దాలుగా కనిగిరి ప్రజలు కలగన్న రైలు కల ఎట్టకేలకు సాకారం అయింది. నడికుడి–శ్రీకాళహస్తి రైల్వే బ్రాడ్ గేజ్ లైన్ కనిగిరి వరకు పూర్తి కావడంతో, రైలు కనిగిరి రైల్వే స్టేషన్‌కు చేరుకుంది. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని పురస్కరించుకుని కనిగిరి రైల్వే స్టేషన్ వద్ద ప్రజలు అపూర్వ సంబరాలు నిర్వహించారు. ఎన్నో ఏళ్ల కల... ఇన్నాళ్ల నిరీక్షణ... ఈ రోజు నిజమైన ఆనందం" అంటూ ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. రైలు కనిగిరికి చేరుకున్న వేళ స్టేషన్ ప్రాంగణం నినాదాలు, హర్షధ్వానాలతో మార్మోగిపోయింది. ఈ సందర్భంగా కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి రైల్వే స్టేషన్‌కు చేరుకొని ప్రజలతో కలిసి ఈ చారిత్రాత్మక ఘట్టంలో పాల్గొన్నారు. రైల్వే లైన్ పూర్తవడం వల్ల కనిగిరి నియోజకవర్గానికి రవాణా, వాణిజ్యం, విద్య, ఉపాధి రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్షను నెరవేర్చిన ఈ రైల్వే ప్రాజెక్ట్ కనిగిరి అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందన్నారు. రైల్వే సౌకర్యం అందుబాటులోకి రావడం వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులకు ఎంతో ఉపయోగం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కనిగిరి రైల్వే స్టేషన్ వద్ద ప్రజల హాజరు తిరునాళ్లను తలపించేలా కనిపించింది. కుటుంబాలతో తరలివచ్చిన ప్రజలు, యువత, మహిళలు ఉత్సాహంగా సంబరాలు జరుపుకుంటూ చారిత్రాత్మక క్షణానికి సాక్షులయ్యారు. కనిగిరి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఈ రోజు ప్రజల హృదయాల్లో మరపురాని జ్ఞాపకంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# గ్రూప్ 2 సెలక్షన్ ద్వారా అసిస్టెంట్ సెక్షన్ ?

# అధికారిగా ఉద్యోగం సాధించిన లక్ష్మీ వైష్ణవి

గాయత్రి వార్తలు

ఈ కంప్యూటర్ యుగంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలంటే చిన్న విషయం కాదు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి తెలివితేటలు వున్నవారికే సాధ్యం అవుతుందని ఇట్లే చెప్పవచ్చును. చాలామంది భీటెక్ ఎంటెక్ చేసినవారు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు రాక సాఫ్ట్వేర్ రంగంలో పనిచేయుచున్నారు. కానీ ప్రభుత్వ ఉద్యోగాలు రావడం అంటే పిల్లలు తల్లితండ్రులు ఎంతో పుణ్యం చేసి ఉండాలనేది నిదర్శనం గా చెప్పవచ్చును. కనిగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా



పనిచేయుచున్న కుంచాల శ్రీనివాసరెడ్డి కుమార్తె లక్ష్మీ వైష్ణవి 25సం. ప్రభుత్వం నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ ద్వారా ఉత్తీర్ణత సాధించింది. మంగళగిరి సెక్రటరియేట్ లో అసిస్టెంట్ సెక్షన్ అధికారిగా కుంచాల లక్ష్మీ వైష్ణవి గజిటెడ్ స్థాయిలో ఉద్యోగం సాధించడమంటే ఘనత పొందడం అవుతుంది. అందరి వల్ల సాధ్యం కాదని మట్టిలో మాణిక్యం ను తీయడమంటే లక్ష్మీ వైష్ణవి వల్లనే జరిగిందని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రా అన్నారు. ముందు ముందు ఇండియన్ అడ్మినిస్ట్రేషన్ సర్వీస్ ద్వారా జిల్లా కలెక్టర్ గా పదోన్నతి పొందాలని మంచి తెలివితేటలు వున్న కుంచాల లక్ష్మీ వైష్ణవి కలెక్టర్ అవుతుందని శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి దీవించి అభినందనలు తెలియజేసారు.

# రైతులకు ఏపీ ప్రభుత్వం అలర్ట్..!!

**(మొదటిపేజి తరువాయి)** రాష్ట్ర ప్రభుత్వం తన ప్రకటనలో వెల్లడించింది.

**ఫార్మర్ రిజిస్ట్రీతో ఉపయోగాలు...** సులభంగా ప్రభుత్వ పథకాలు పొందే అవకాశం – కేంద్ర ప్రభుత్వ పథకాలకు అర్హత –పీఎం కిసాన్ పథకం పొందేందుకు తప్పనిసరి – పెట్టుబడి సాయం, సబ్సిడీలు, రాయితీలు పొందే అవకాశం –రైతుకు 11 అంకెల ప్రత్యేక యూనిక్ ఐడీ

**ఎలా నమోదు చేయించుకోవాలి..** రైతులకు ప్రత్యేకంగా 11 అంకెల యూనిక్ నెంబర్ ఐడీ ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా అందిస్తారు. దీంతో ప్రభుత్వ పథకాలకు అర్హులను ఎంపిక



చేయడానికి సులువుగా ఉంటుంది. సమీపంలోని రైతు సేవా కేంద్రాలకు వెళ్లి నమోదు చేయించుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం వీవీఏలను రైతులు సంప్రదించాలి. గత ఏడాదిగా ఈ నమోదు ప్రక్రియ చేపడుతున్నారు. రైతులు తమ ఆధార్ కార్డ్, పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్‌తో లింక్ అయి ఉన్న మొబైల్ నెంబర్‌ను తమ వెంట తీసుకెళ్లాల్సి ఉంటుంది. దీంతో రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది మీ వివరాలను ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేస్తారు. అనంతరం మీకు యూనిక్ ఐడీ కేటాయిస్తారు. ఈ నెంబర్ మీ మొబైల్‌కు మెస్సేజ్ రూపంలో వెంటనే వస్తుంది. రైతుల ప్రభుత్వ పథకాలు పొందేందుకు ఇది చాలా ఉపయోగపడుతుందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికీ చాలామంది ఈ ప్రక్రియ పూర్తి చేసుకోలేదు. చాలామంది రైతులకు దీని గురించి సరైన అవగాహన లేకపోవడం వల్ల చేయించుకోవడం లేదు. దీంతో ప్రభుత్వ పథకాలను పొందటంతో ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశముంది. దీంతో ఈ ప్రక్రియ పూర్తి చేయించుకోవాల్సిందిగా రైతులకు ప్రభుత్వం అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తోంది. అధికారులు గ్రామాల్లోకి వెళ్లి ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాల్సిందిగా సూచిస్తున్నారు.

# మోదీ మార్క్ ఏఐ వ్యూహం..

## టెక్ దిగ్గజాలతో ప్రధాని భేటీ.. ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ దిశానిర్దేశం

ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా విస్తరిస్తున్న వేళ ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా రంగంలోకి దిగారు. దేశంలోని అగ్రశ్రేణి టెక్ సీఈవోలు, ఐఐటీ నిపుణులతో సమావేశమై, భారత్‌ను ఏఐ పవర్‌హౌస్‌గా మార్చేందుకు బ్లూప్రింట్ సిద్ధం చేశారు. అసలు భారత్ రూపొందించబోతున్న స్వదేశీ AI వ్యూహం ఏంటి గ్లోబల్ టెక్ దిగ్గజాలకు మోదీ ఇచ్చిన పిలుపు ఏంటి.. అనేది తెలుసుకుందాం..



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రపంచాన్ని శాసిస్తున్న తరుణంలో భారత్ ఈ రంగంలో అగ్రగామిగా ఎదగడమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక అడుగులు వేస్తున్నారు. లోక్ కళ్యాణ్ మార్గ్‌లోని తన నివాసంలో దేశంలోని దిగ్గజ టెక్ కంపెనీల జజూలు, ఏఐ నిపుణులతో ప్రధాని ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఫిబ్రవరిలో జరగనున్న ఇండియా-AI ఇంపాక్ట్ సమ్మిట్ నేపథ్యంలో ఈ సమావేశం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

**UPI తరహాలోనే AIలోనూ భారత్ సత్తా చాటాలి...** భారతదేశం UPI ద్వారా ప్రపంచానికి తన సాంకేతిక నైపుణ్యాన్ని ఇప్పటికే నిరూపించుకుందని.. ఇప్పుడు ఏఐ రంగంలో కూడా అలాంటి విజయాలు సాధించాలని ప్రధాని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో స్వదేశీ AI సాంకేతికతను ప్రోత్సహించాలని, టెక్నాలజీలో స్వావలంబన సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. భారత్ వద్ద ఉన్న డేటా వైవిధ్యం, ప్రజాస్వామ్య విలువలు ప్రపంచ దేశాలకు మనపై నమ్మకాన్ని కలిగిస్తాయని, అందుకే భారత్‌ను గ్లోబల్ ఏఐ హబ్‌గా మార్చాలని జజూలకు విజ్ఞప్తి చేశారు.

**AI నైతికతపై రాజీ లేదు...** AI అభివృద్ధిలో కేవలం వేగం మాత్రమే కాదు.. భద్రత, పారదర్శకత కూడా ముఖ్యమని మోదీ స్పష్టం చేశారు. AI దుర్వినియోగం కాకుండా దాని వినియోగం పారదర్శకంగా, న్యాయంగా ఉండేలా పటిష్టమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించాలని సూచించారు. యువతలో AI నైపుణ్యాలను పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని నిపుణులను కోరారు.

**దిగ్గజాల కలయిక...** ఈ సమావేశంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ , విప్రో, ఎజూ టెక్, జోహో కార్పొరేషన్, జియో ప్లాట్‌ఫామ్స్, అదానీ కనెక్స్ వంటి దిగ్గజ కంపెనీల జజూలతో పాటు.. IIT మద్రాస్, IIT బాంబే, IIIT హైదరాబాద్ నిపుణులు పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, రాజీవ్ చంద్రశేఖర్ కూడా ఈ చర్చల్లో భాగస్వాములై, ప్రభుత్వ మద్దతును వారికి వివరించారు.

## రాష్ట్రపతి ప్రసంగం దేశ ప్రజల అత్మ విశ్వాసాన్ని..

# ప్రతిబింబిస్తుంది: ప్రధాని మోదీ

గురువారం 2026 బడ్జెట్ సెషన్‌లో రెండవ రోజు ప్రారంభమైంది. లోక్‌సభలో ఇవాళ ఆర్థిక సర్వేను ప్రస్తాస్తారు. దీనిలో ప్రభుత్వ ఖర్చులోని ప్రతి పైసా లెక్కించడం జరగుతుంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ ఆర్థిక సర్వేను సభలో ప్రతిపాదిస్తారు. ఇది GDP వృద్ధి, ద్రవ్యోల్బణం, బ్యాంకింగ్, వ్యవసాయం సహా వివిధ రంగాల పనితీరు, ఎగుమతుల్లో పెరుగుతున్న బలాన్ని ప్రస్తావించవచ్చు.



ప్రతి సంవత్సరం బడ్జెట్‌కు ఒక రోజు ముందు ఆర్థిక సర్వేను ప్రవేశ పెడతారు. కానీ ఈసారి దానిని రెండు రోజుల ముందు లోక్‌సభలో ప్రవేశపెట్టబోతున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోదీ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రపతి ప్రసంగం 140 కోట్ల మంది భారతీయుల విశ్వాసానికి ప్రతిబింబిస్తుందని ప్రధాని మోదీ అన్నారు. దేశప్రజల సామర్థ్యం, వారి ఆకాంక్షలకు, ముఖ్యంగా యువత స్ఫూర్తికి నిదర్శనమని అన్నారు. “పార్లమెంటు సభ్యులకు, దేశ ప్రజలకు మార్గనిర్దేశం చేయడానికి రాష్ట్రపతి అనేక విషయాలు చెప్పారు. రాష్ట్రపతి వ్యక్తం చేసిన అంచనాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తుంది. ఎంపీలు అందరు రాష్ట్రపతి ప్రసంగానికి సంతృప్తితో ఉన్నారని నమ్మకంగా ఉంది..” అని ప్రధాని మోదీ అన్నారు.

# ఏపీలో నాలుగు కొత్త విమానాశ్రయాలు.. తాడేపల్లిగూడెంపై కేంద్రం కీలక ప్రకటన

- తాడేపల్లిగూడెంలో కొత్త విమానాశ్రయం ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం ప్రతిపాదన
- అధ్యయనం చేయాలని ఏఏఐని కోరినట్లు తెలిపిన కేంద్ర మంత్రి.
- పరిశీలనలో ఉన్న కుప్పం, శ్రీకాకుళం, ఒంగోలు ఎయిర్‌పోర్టుల ప్రతిపాదనలు.
- రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ కార్గో టెర్మినల్ సామర్థ్యం వినియోగం కావట్లేదని వెల్లడి.

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ (బి.ప్రభాకర్ )



ఏపీలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటు దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. తాడేపల్లిగూడెంలో కొత్త ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు అవకాశాలపై అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లు కేంద్రం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయమంత్రి మురళీధర్ మోహోల్ సమాధానమిచ్చారు. ఈ నెలలోనే ఏపీ ప్రభుత్వం నుంచి ఈ అభ్యర్థన అందిందని, విమానాశ్రయానికి అవసరమైన స్థల వివరాలను కూడా ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ)కు అందజేసిందని ఆయన వివరించారు.

ఇదిలాఉంటే.. రాష్ట్రంలోని మరో మూడు ప్రాంతాల్లో విమానాశ్రయాల ఏర్పాటుకు సంబంధించి ప్రాథమిక అధ్యయనాలు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి తెలిపారు. కుప్పం, శ్రీకాకుళం, ఒంగోలులో ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి ఏఏఐ ఇప్పటికే అధ్యయనం పూర్తి చేసిందన్నారు. ఈ మూడు విమానాశ్రయాల నిర్మాణానికి అవసరమైన భూమి అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 'గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్స్' విధానం కింద పౌరవిమానయాన శాఖకు ప్రతిపాదనలు పంపిందని, అవి ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయని మురళీధర్ మోహోల్ పేర్కొన్నారు. మరోవైపు రాజమండ్రి ఎయిర్‌పోర్టులోని కార్గో టెర్మినల్ పూర్తిస్థాయిలో వినియోగంలో లేదని కేంద్రం స్పష్టం చేసింది. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ప్రశ్నకు మంత్రి బదులిస్తూ.. ఏటా 17,200 టన్నుల సామర్థ్యం ఉన్న ఈ టెర్మినల్ నుంచి 2024-25లో కేవలం 25 టన్నుల సరుకు మాత్రమే రవాణా అయిందని (0.15% వినియోగం) తెలిపారు. ఈ కారణంగా అక్కడ అదనపు కార్గో సౌకర్యాలు కల్పించే ఆలోచన లేదన్నారు.

### ఏపీలో భారీగా పెరిగిన టోల్ టాక్స్...

ఏపీలో భారీగా పెరిగిన టోల్ ట్యాక్స్ వసూళ్లు ఇదే సమయంలో ఏపీలో టోల్ ట్యాక్స్ వసూళ్లు గణనీయంగా పెరిగాయని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లోక్‌సభలో వెల్లడించారు. రాష్ట్రంలో 2023లో రూ.3,402 కోట్లు, 2024లో రూ.3,495 కోట్లు వసూలు కాగా, 2025లో ఆ వసూళ్లు రూ.4,126 కోట్లకు చేరినట్లు ఆయన తెలిపారు.

# మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన జనసేన నేతలు

గాయత్రి వార్తలు



స్వాతంత్ర సమరయోధులు, జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జనసేన పార్టీ నాయకులు పేట బ్రదర్స్ మిత్ర బృందం ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గాంధీ యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ, సత్యం, అహింస అనే సిద్ధాంతాలను ఆయుధాలుగా చేసుకుని ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం వంటి ఉద్యమాల ద్వారా బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడి దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. అలాగే అంటరానితనం నిర్మూలన కోసం ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు.ప్రతి పౌరుడు గాంధీ బోధించిన న్యాయ మార్గాన్ని, సత్యం అహింస సూత్రాలను జీవితంలో అమలు చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, మనీ, ప్రదీప్ కుమార్, నవీన్, హరి, చందు, జానీ, రాజా, భాను, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రక్షిత పథకాలలో నీటి నాణ్యత పరిశీలించాలి - మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్

గాయత్రి వార్తలు







పట్టణంలోని త్రాగునీటి వనరులు, రక్షిత పథకాలలో నీటి నాణ్యత పరిశీలించి వాటి బాగుగు అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం జలరక్ష మాసం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పురపాలకసంఘం పరిధిలోని పాతకూచిపూడిపల్లి, మాచవరంలలోని నీటి ట్యాంక్ లను శుభ్ర పరిచారు. ఈ సందర్భంగా కమీషనర్ పి. శ్రీధర్ మాట్లాడుతూ శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి గారి ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధిలో గల నీటి సరఫరా ట్యాంకులను పూర్తిస్థాయిలో శుభ్రపరచడం వంటి కార్యక్రమాలను ఫిబ్రవరి నెల సేఫ్ వాటర్ మంత్ కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన అమలు చేయనున్నట్లు తెలిపారు. శుద్ధి చేయని భూగర్భజలాన్ని తాగడానికి లేదా వంట కార్యకలాపాలకు వినియోగించ వద్దని తెలిపారు. అవసరమైతే స్నానము మరియు ఇతర గృహ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని సూచించారు. కనిగిరి ఆర్.డబ్యు,ఎస్ కార్యాలయంలోని సిపి.డబ్యు,ఎస్ స్కీం మరియు బోర్ వెల్స్ ప్రాంతాలను సందర్శించి నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించారు. ఇంజనీరింగ్ విభాగానికి అవసరమైన మరమ్మతులు, ట్యాంకుల శుభ్రపరిచే పనులు, పైప్ లీకేజీల సరిదిద్దే పనులను తక్షణం చేపట్టాలని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశించారు. కనిగిరి మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, కూటమి నాయకులు, పుర ప్రజలు ఈ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ కోటేశ్వరరావు, మునిసిపల్ సిబ్బంది, సచివాలయ ఎమినిటి సెక్రెటరీలు, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ విలేకరి శంకర్రావుకు ఘన సన్మానం

గాయత్రి వార్తలు



జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా ఎంపికైన సీనియర్ జర్నలిస్ట్ కె. ఎస్. శంకర్రావును ఏ.పీ. డబ్ల్యూ.జే.ఎఫ్. అధ్యక్ష, కార్యవర్గం ఘనంగా సన్మానించారు.ఆయనకు పుష్పగుచ్చాన్ని అందజేసి, శాలువా కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఆయన జర్నలిజం ద్వారా ప్రజల సమస్యలను వెలికితీస్తూ, అధికారులు, పాలకుల ద్వారా సమస్యల సాధనకు కృషి చేశారు. ఆ తర్వాత ఏపీ డబ్ల్యూజేఎఫ్ సంఘసభ్యులుగా ఎదుగుతూ అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా ఎంపికయ్యారు. జర్నలిజం లో అంచెలంచెలుగా ఎదుగుతూ అందరి ఆదరాభిమానాలను చూరగొన్న శంకర్రావును అభినందిస్తున్నామని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు ఎస్ డి జబీర్, కార్యదర్శి వైవి హరీష్, ఉపాధ్యక్షుడు కే సోమశేఖర్, జిల్లా నాయకులు మిల్టన్ ప్రతాప్, డి దాసు, సతీష్ కుమార్, సత్యనారాయణ, శ్రీనివాసు, మౌనిక అర్జున్ రావు, ఎస్ కే బాబ్జి, దొరబాబు, చందు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో రహదారి భద్రతపై చైతన్యం తీసుకొచ్చిన ఎంజీఎం స్కూల్

గాయత్రి వార్తలు



పట్టణంలోని ఎంజీఎం స్కూల్ ప్రాంగణంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దామోదర నాయుడు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, రహదారులపై భద్రతే ప్రథమ లక్ష్యంగా ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు ఉపయోగించే సమయంలో హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని తెలిపారు.ఈ సందర్భంగా జాతీయ రహదారి భద్రత అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఎంజీఎం స్కూల్ విద్యార్థులకు ఫస్ట్, సెకండ్, థర్డ్ బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న ఎంజీఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ, ట్రాఫిక్ నియమాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. స్కూల్ నుంచే ఈ మార్పుకు శ్రీకారం చుట్టి, ప్రతి విద్యార్థి హెల్మెట్ ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటించేలా ప్రోత్సహిస్తామని తెలిపారు. అలాగే తల్లిదండ్రులు కూడా రహదారి భద్రత విషయంలో పిల్లలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దామోదర నాయుడు, ఎంజీఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్, ఎంజీఎం స్కూల్ హెడ్మాస్టర్ మునిరత్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి- ఎస్.టి.యు

గాయత్రి వార్తలు



శ్రీ కాళహస్తి మండలం తహసీల్దార్ కార్యాలయం నందు ఎస్ టి యు రాష్ట్ర శాఖ ఆదేశాలు మేరకు శ్రీ కాళహస్తి మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దారులకు వినతి పత్రం సమర్పణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుణశేఖర్ మరియు ప్రధాన కార్యదర్శి వి మధు, జిల్లా అధ్యక్షులు పూడి సుధాకర్ యాదవ్, రాష్ట్ర కౌన్సిలర్ చిర్రి. హరికృష్ణ యాదవ్, జిల్లా ఆదనపు ప్రధాన కార్యదర్శి గుమ్మడి మురళి, జిల్లా ఉపాధ్యక్షులు తొండు కృష్ణయ్య ,శ్రీకాళహస్తి డివిజనల్ కన్వీనర్ సురగాని. నాగూర్ పాల్గొని, ఉపాధ్యాయుల సమస్యలను తహసీల్దార్ గారికి వివరించి వినతి పత్రాన్ని అందజేశారు. అలాగే నాయకులు శివ కుమార్, మోహన్, దామోదరం, స్టాలిన్, రమణయ్య ,శ్రీనివాసులు, హరినాధ రెడ్డి , శ్రీహరి, చంద్రశేఖర్ ,ధన కిషోర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ మద్దతు తెలియజేశారు.ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాల్సిందిగా ఈ సందర్భంగా నాయకులు కోరారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ గారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ గళం : సమావేశంలో బాలగురవం బాబు, దామోదరం రెడ్డి

గాయత్రి వార్తలు



విజయవాడలోని ఆంధ్ర రత్న భవన్‌లో అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్రస్థాయి కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశానికి తిరుపతి జిల్లా కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు. తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ శ్రేణులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైఎస్ షర్మిలా రెడ్డి మాట్లాడుతూ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న గ్రామజీ పథకం వల్ల నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. రాబోయే రోజుల్లో ఈ పథకానికి వ్యతిరేకంగా జిల్లాల పర్యటన కార్యక్రమం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పిస్తామని, ఉపాధి హామీ పథకం విశిష్టతను ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని కాంగ్రెస్ పార్టీ తరపున బహిర్గతం చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బల్ల హరి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు జ్యోతీశ్వర్ నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీతారామ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివశంకర్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.
6

# త్రాగునీటీ సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని మంత్రి నారాయణను కోరిన గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల..

### తక్షణమే ASC గ్రాంట్ ద్వారా రూ. కోటి రూపాయలు మంజూరు చేసిన మంత్రి ...

గాయత్రి వార్తలు



రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిద్దలూరు మున్సిపాలిటీలోని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. రానున్న వేసవిలో పట్టణ ప్రజల త్రాగునీటి సమస్యను పరిష్కారం చేసేందుకు, ముందస్తు చర్యలు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని వారికీ విన్నవించారు. తక్షణమే స్పందించిన మంత్రి నారాయణ ాూజ గ్రాంట్ ద్వారా తక్షణ సహాయంగా రూ. కోటి రూపాయలు నిధులు మంజూరు చేశారు. త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, అవసరమైతే మరిన్ని నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు...


# '3.0' పథకం కింద ఆధునిక కుట్టు మిషన్లు

గాయత్రి వార్తలు

ఏపీలో కూటమిప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.రాష్ట్రంలో ఆదరణ 3.ా పథకం అమలుకు సిద్ధమైంది. ఆదరణ 3.0 పథకం కింద టైలర్లకు ఆధునిక కుట్టు మిషన్లు అందిస్తామని బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత తెలిపారు.తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో టైలర్ల ఫెడరేషన్ ఛైర్మన్ ఆకాశపు స్వామి, మంత్రిని కలిసి వినతిపత్రం అందించారు. రూ.1,000 కోట్లతో త్వరలో అమలు కానున్న ఈ పథకం ద్వారా అన్ని సామాజికవర్గాల టైలర్లకు మేలు జరుగుతుందని మంత్రి వివరించారు.



# వరుసగా సినిమాలతో ప్రభాస్ బిజీ









వరుసగా సినిమాలు పూర్తి చేయడంలో ప్రభాస్ బిజీగా ఉన్నారు. ప్రస్తుతం 'ఫౌజీ', 'స్పిరిట్' సినిమాల చిత్రీకరణ సాగుతుండగా, 'కల్కి2' సినిమానీ పట్టాలెక్కించాలని నిర్ణయించారు. విజయవంతమైన 'కల్కి 2898 ఏడీ'కి కొనసాగింపుగా రూపొందుతున్న చిత్రమే 'కల్కి 2'. నాగ్ అశ్విన్ కొంతకాలంగా ఈ సినిమా పూర్వ నిర్మాణ పనుల్ని చేస్తూ వస్తున్నారు. వచ్చే నెలలోనే ప్రారంభం కానున్న ఈ సినిమాకీ ప్రభాస్ కొన్ని రోజులు డేట్స్ కేటాయించినట్టు తెలుస్తోంది. అంటే... మళ్లీ మూడు సినిమాల్ని ఒకేసారి ముందుకు నడిపిస్తారన్నమాట. 'ది రాజాసాబ్' ఫలితాన్ని దృష్టిలో పెట్టుకుని వీలైనంత త్వరగా ఆయన కొత్త సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలనే ఉద్దేశంలో ఉన్నట్టు తెలుస్తోంది. నిజానికి ఒక సినిమా పూర్తయ్యాక మరొక సినిమా అనే పద్ధతికి ఎప్పుడో ఫుల్‌స్టాప్ పెట్టేశారు ప్రభాస్. ఆయన కొంతకాలంగా ఒకేసారి రెండు, మూడు చొప్పున సినిమాల్ని ముందుకు నడిపిస్తున్నారు. 'ది రాజాసాబ్' సినిమాతో బిజీగా ఉన్న సమయంలోనే, 'కల్కి 2898 ఎ.డి', 'ఫౌజీ' సినిమాల్నీ చేశారు. దేశవ్యాప్తంగా బలమైన మార్కెట్ ఉన్న ఆయన కోసం పలు కథలు సిద్ధం అవుతున్నాయి. అన్నీ కూడా పాన్ ఇండియా స్థాయిలో, భారీ హంగులతో రూపొందుతున్న కథలే. ఏడాదికి రెండు సినిమాలైనా ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలనే లక్ష్యంతో ఆయన ఆయా ప్రాజెక్టుల్ని వెంట వెంటనే పట్టాలెక్కిస్తూ వాటి కోసం డేట్లు కేటాయిస్తున్నారు.

# అమ్మా నీ ఆశీర్వాదమే నా బలం

## తల్లి అంజనాదేవి పుట్టినరోజు చిరు పోస్ట్



పదవులు, ఖ్యాతి, పేరు ఎంత ఉన్నా.. తల్లి ముందు మాత్రం ప్రతి కొడుకు చిన్నవాడే. అదే విషయాన్ని మరోసారి నిరూపించారు మెగాస్టార్ చిరంజీవి. కోట్లాది మంది అభిమానులకు ఆయన లెజెండ్ అయినా, తన తల్లి అంజనా దేవి ముందు మాత్రం ఒక సాధారణ కుమారుడిగా మారిపోతారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా చిరంజీవి చేసిన భావోద్వేగ పోస్ట్ ఇప్పుడు అభిమానులను హత్తుకుంటోంది. జనవరి 29 అంజనా దేవి పుట్టినరోజు కావడంతో, చిరంజీవి సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. 'అమ్మా.. నీ ఆశీర్వాదమే నా బలం. పుట్టినరోజు శుభాకాంక్షలు' అంటూ ఎక్స్ లో ఓ ఎమోషనల్ మెసేజ్‌ను పంచుకున్నారు. ఈ సందేశంతో పాటు ఒక ప్రత్యేక వీడియోను కూడా అభిమానులతో షేర్ చేశారు. ఆ వీడియోలో మెగా కుటుంబ సభ్యులందరితో కలిసి అంజనా దేవి గడిపిన అరుదైన క్షణాలు, కుటుంబ వేడుకల ఫోటోలు, మధురమైన జ్ఞాపకాలు కనిపిస్తున్నాయి. ఈ విజువల్స్ అభిమానులను మాత్రమే కాదు, సామాన్య ప్రేక్షకులను కూడా భావోద్వేగానికి గురిచేస్తున్నాయి. వీడియో విడుదలైన కొద్దిసేపటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మెగా అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తూ అంజనమ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. చిరంజీవి తన తల్లిపై ఉన్న ప్రేమను ఎప్పుడూ దాచుకోరు. ప్రతి ఏడాది ఆమె పుట్టినరోజు, మదర్స్ డే వంటి సందర్భాల్లో తప్పకుండా ఆమెను గుర్తు చేసుకుంటారు. షూటింగ్‌లు, రాజకీయ కార్యక్రమాలు, ఇతర బాధ్యతలతో ఎంత బిజీగా ఉన్నా.. తల్లితో సమయం గడపడానికి చిరు ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తారని సన్నిహితులు చెబుతుంటారు. కుటుంబ విలువలు, క్రమశిక్షణ, ఓర్పు, సహనం వంటి గుణాలు తన తల్లి నుంచే నేర్చుకున్నానని చిరంజీవి పలు సందర్భాల్లో వెల్లడించారు. మెగా కుటుంబానికి అంజనా దేవి ఒక అండగా, ధైర్యంగా ఉంటారని చిరు ఎప్పుడూ చెబుతుంటారు. గత ఏడాది కూడా ఆమె పుట్టినరోజును కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు.



# యుఫోరియాతో విజయం సాధిస్తా: గుణశేఖర్

కొన్ని సంవత్సరాలు సినిమాలకు దూరంగా విలువైన సమయాన్ని వృథా చేశానని దర్శకుడు గుణశేఖర్ చెప్పారు. కానీ, ఇప్పుడు పూర్తిగా దృష్టిసారించినట్లు తెలిపారు. ఇకపై ఎలాంటి విరామం లేకుండా నిరంతరం సినిమాలు చేస్తానని, బలమైన కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకురావడమే తన లక్ష్యమని వెల్లడించారు. ప్రస్తుతం ఆయన యుఫోరియా సినిమాతో ముందుకు వచ్చారు. ప్రేమ కథలనైనా, దేశభక్తి చిత్రాలైనా, చారిత్రక సినిమాలనైనా తనదైన శైలిలో తెరకెక్కించగల దర్శకుడు గుణశేఖర్. ఇప్పుడాయన 'యుఫోరియా'తో పలకరించేందుకు సిద్ధమయ్యారు. ఈ సినిమా ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన తన కెరీర్ గురించి మాట్లాడారు. కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేదని 'యుఫోరియా'తో హిట్‌ను సొంతం చేసుకుంటానన్న నమ్మకం ఉందన్నారు. గతంతో పోలిస్తే తన అనుభవం, ఆలోచనా విధానం ఇప్పుడు మరింత ఉన్నతస్థాయికి చేరాయన్నారు. రాబోయే ప్రాజెక్టులు మరింత ప్రత్యేకంగా ఉంటాయని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. 1992లో ఇండస్ట్రీకి వచ్చిన గుణశేఖర్ వరుస సినిమాలతో అలరించారు. 2015లో 'రుద్రమదేవి' తర్వాత 8 సంవత్సరాలు విరామం తీసుకున్నారు. తర్వాత 2023లో సమంతతో 'శాకుంతలం' తీశారు. అది కూడా అనుకున్నస్థాయిలో విజయం సాధించలేదు. ఇప్పుడు మూడేళ్ల తర్వాత 'యుఫోరియా' అనే కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకులను పలకరించనున్నారు. నేటి యువతకు, కుటుంబ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే వైవిధ్యమైన కథతో రూపొందిన చిత్రమిదని ఆయన తెలిపారు. భూమిక, సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేశ్ గవిరెడ్డి ప్రధాన పాత్రలు పోషించారు.

# హైప్ క్రియేట్ చేసినా..ప్రేక్షకులు ఆదరిస్తారా అన్నదే ముఖ్యం

## సినిమాల తీరుపై నటుడు విజయ్ సేతుపతి కామెంట్స్



తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు కోలీవుడ్ యాక్టర్ విజయ్ సేతుపతి. ప్రస్తుతం అరవింద్ స్వామితో కలిసి గాంధీ టాక్స్ సినిమాలో నటిస్తున్నాడు. సాదాసీదా నటనతో ప్రేక్షకులను కట్టిపడేయడం ఈ టాలెంటెడ్ నటుడి స్పెషాలిటీ అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్నాడు మక్కళ్ సెల్వన్. ఈ రోజుల్లో చాలా మంది యాక్టర్లు, డైరెక్టర్లు తమ సినిమాలు ప్రేక్షకులను ఆకర్షించేందుకు హైప్ క్రియేట్ చేసేందుకు ఏదో ఒక విషయాన్ని హైలెట్ చేయాలని ప్రయత్నిస్తుంటారని తెలిసిందే. విజయ్ సేతుపతి తన అప్‌కమింగ్ మూకీ సినిమా 'గాంధీ టాక్స్' గురించి మాట్లాడాడు.. డైలాగ్స్ లేకుండా ఎమోషన్స్‌తో ప్రేక్షకులతో దగ్గరయ్యేందుకు రెడీ అవుతున్నారు విజయ్ సేతుపతి, అరవింద్ స్వామి. ప్రేక్షకులకు వినోదం కోసం థియేటర్లకు వస్తారు కాబట్టి ఫిల్మ్‌మేకర్స్ ప్రేక్షకులు అర్థం చేసుకోలేని విధంగా సినిమా తీయొద్దని సూచించాడు విజయ్ సేతుపతి. ఓ వైపు ప్రయోగాలకు వెల్ కమ్ చెబుతూనే.. మరోవైపు ప్రేక్షకులు ప్రత్యేకించి డబ్బులు చెల్లించి సినిమా చూసేందుకు వస్తున్నప్పుడు వారికి ఖర్చు భారమనిపించేలా సినిమా ఉండకూడదని అన్నాడు విజయ్ సేతుపతి. గాంధీ టాక్స్ స్పెషల్ సినిమా ఏం కాదు.. కానీ సరికొత్త సినిమా చూసిన అనుభూతిని మాత్రం తప్పకుండా ఇస్తుందని ధీమా వ్యక్తం చేశాడు. సినిమా సంప్రదాయ ఫార్మాట్ ను ఫాలో అవకపోవడంతో గాంధీ టాక్స్ చిత్రాన్ని ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో టీం మెంబర్స్ అంతా మొదట ఆందోళన చెందారని.. అయితే దగ్గరి స్నేహితులకు స్పెషల్ స్క్రీనింగ్ వేసిన తర్వాత పాజిటివ్ స్పందన వచ్చిందని.. దాంతో సినిమాపై నమ్మకం పెరిగిందన్నాడు విజయ్ సేతుపతి. అయితే వారిచ్చిన ఫీడ్ బ్యాక్ సినిమా మార్కెట్ కోసం ఉపయోగపడదని కూడా చెప్పాడు. టీం అంతా ముందుగా ఈ చిత్రాన్ని సూపర్ హిట్ అవుతుందని ఆశలు పెట్టుకున్నారు. కానీ వారిప్పుడు సినిమా హిట్టవ్వాలని కోరుకుంటున్నారని చెప్పుకొచ్చాడు.

# బాలీవుడ్‌లో తొలి అడుగు?



'కన్నప్ప' సినిమాతో ప్రేక్షకుల్ని అలరించింది యువకథానాయిక ప్రీతి ముకుందన్. ఇందులో నెమలి పాత్రలో కనిపించి ఆకట్టుకున్న ఈమె.. ఇప్పుడు బాలీవుడ్‌లో తొలి అడుగు వేయడానికి సన్నద్ధమవుతోన్నట్లు తెలుస్తోంది. హిందీ హీరో కార్తిక్ ఆర్యన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఓ సినిమాలో ప్రీతిని కథానాయికగా ఎంపిక చేసిందట చిత్రబృందం. "ప్రస్తుతం కార్తిక్ ఖాతాలో కబీర్ ఖాన్ దర్శకత్వం వహిస్తున్న సినిమాతోపాటు.. 'నాగ్జిల్లా' అనే మరో చిత్రం కూడా ఉంది. ఈ రెండింటిలో ఒక సినిమాలో కార్తిక్‌కు జోడీగా కనిపించనుంది ప్రీతి. ప్రస్తుతం ఆమెతో చర్చలు జరుగుతున్నాయి. త్వరలో దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంద"ని బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మరి కార్తిక్ సరసన ప్రీతి కనిపిస్తుందో లేదో తెలుసుకోవాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# శింబుకి జోడీగా?



గతేడాది 'సన్ ఆఫ్ సర్దార్ 2' అనే ఒక్క సినిమాతోనే సరిపెట్టుకున్న అందాల తార మృణాల్ ఠాకూర్.. ఈ సంవత్సరం వరుస సినిమాలతో తెరపై సందడి చేయడానికి ముస్తాబవుతోంది. ఇందులో భాగంగానే ఆమె.. మరో ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. శింబు ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'ఎస్‌టీఆర్51' (వర్కింగ్ టైటిల్). 'డ్రాగన్' ఫేమ్ అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో కథానాయికగా మృణాల్‌ను ఎంపిక చేసినట్లు సమాచారం. ప్రస్తుతం దీని గురించే చర్చలు జరుగుతున్నాయనీ, అన్నీ సవ్యంగా జరిగితే ఈ సినిమాతోనే మృణాల్ తమిళంలోకి అడుగుపెట్టనుందని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా తీర్చిదిద్దుతున్న ఈ సినిమా షూటింగ్‌ను శరవేగంగా పూర్తి చేసి.. 2027లో విడుదల చేయాలని నిర్ణయించుకున్నట్లు చిత్ర వర్గాలు చెప్పాయి. మరి పాత్రలతోనే గుర్తుండిపోయే మృణాల్.. తమిళంలో ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలి.

## వీరిద్దరినీ ఒకే తెరపై చూడాలని నాకూ ఉంది

రజనీకాంత్, కమల్‌హాసన్ కలిసి నటించనున్న సినిమా ప్రాజెక్టు గురించి దర్శకుడు లోకేశ్ కనగరాజ్ మాట్లాడారని రజనీకాంత్ కుమార్తె, నిర్మాత సౌందర్య రజనీకాంత్ తెలిపారు. 'టూరిస్ట్ ఫ్యామిలీ' చిత్రదర్శకుడు అభిషాన్ జీవింత్ కథానాయకుడిగా పరిచయమవుతున్న 'విత్ లవ్' ఫిబ్రవరి 6న విడుదల కానున్న సందర్భంగా ప్రమోషన్‌లో భాగంగా కోయంబత్తూర్‌లో ఇటీవల విలేకర్ల సమావేశం నిర్వహించారు. చిత్ర నిర్మాతల్లో ఒకరైన సౌందర్య రజనీకాంత్ మాట్లాడుతూ.. తన తండ్రి రజనీకాంత్, కమల్‌హాసన్‌లను ఒకే తెరపై చూడాలనే ఆసక్తి తనకూ ఉందన్నారు. ఈ చిత్రం గురించి దర్శకుడు లోకేశ్ కనగరాజ్ మాట్లాడారని, మిగతా విషయాలను వెల్లడించలేనని తెలిపారు. 'జన నాయగన్' చిత్రం విడుదలలో సెన్సార్ బోర్డు వైఖరి గురించి లేవనెత్తిన ఓ ప్రశ్నకు స్పందించడానికి ఆమె నిరాకరించారు.

*GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,* SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.